# విశ్రాంతిదినము - స్త్రీ

==========================

## బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

విశ్రాంతిదినము అనగానే వాక్యము ఎరుగని బోధకులు వెంటనే మార్కు సువార్త తీసి అందులోని మొదటి భాగాన్ని వదిలేసి రెండవ భాగాన్ని హైలెట్ చేస్తూ **"మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు."** అని చెప్తుతారు.
**(మార్కు 2:27.మరియు విశ్రాంతిదినము మనుష్యుల కొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు.)**

మరి వారి లాజిక్ ప్రకారమే ఇంకొక వాక్యం ఉంది: ఇది చూడండి.

**1.కొరింథీ 11:9 మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీకొరకు సృష్టింపబడలేదు.**

మరి దీని అర్థం ఏమిటి అని మీరు నిలదీశారే అనుకోండి: ఇక అక్కడనుండి తప్పించుకుపోతారు. ఈరోజు స్త్రీ కోసం మానవులు ముఖ్యంగా మగవారు పడని వేదన బాధ అంటూ ఏమైనా ఉందంటారా? మగవాడికి సాటియైన సహాయంగా చేసిన స్త్రీ కొరకు పురుషుడు పడుతున్న తపన ఇంత అంత కాదుగదా!

**మార్కు 2:27.మరియు విశ్రాంతిదినము మనుష్యుల కొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు.**
**1.కొరింథీ 11:9 మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీకొరకు సృష్టింపబడలేదు.**

రెండు వాక్యాలు ఒకేరకంగా ఉన్నాయి కాని ఈ దారి మళ్ళించు బోధకులు ఒకదానికి ఒక అర్థం వేరొక దానికి వేరొక అర్థం చెప్తుతున్నారు. ఇది ఎంత మోసం? గనుక ఇప్పుడైనా వాక్యముతో మోసం చేసే మోసగాళ్ళను గుర్తించి సత్యాన్ని అంగీకరించి వెంబడించండి.

పురుషుడు స్త్రీని వదిలిపెట్టడం ఎంతకష్టమో భక్తుడు విశ్రాంతిదినమును వదలడం కూడా అంతే కష్టం.

| | |
|---|---|
| **మార్కు 2:27.మరియు విశ్రాంతిదినము మనుష్యుల కొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతిదినము కొరకు నియమింపబడలేదు.** | **1.కొరింథీ 11:9 మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీకొరకు సృష్టింపబడలేదు** |

**Bro. Isaac E. Kusuma., AOTLE-India., Malikipuram – 533 253**
**www.aotle-india.org 98493 85038**